అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 186. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.09.04.2025 పేజీలు:4, వెల:రూ.1.00


## రాష్ట్రంలోకి 604 కొత్త మద్యం బ్రాండ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 8 :అమృత్ తెలంగాణ: తెలంగాణ మద్యం మార్కెట్‌లో అడుగుపెట్టేందుకు 92 కంపెనీలకు చెందిన 604 కొత్త బ్రాండ్లు ఉవ్విళ్లూరుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా తమ బ్రాండ్లను తెలంగాణలో విక్రయిస్తామని ఆ కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో 331 ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు, మరో 273 రకాల విదేశీ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి. దేశ, విదేశీ మద్యం బ్రాండ్ల కోసం టీజీబీసీఎల్ ఈ ఏడాది ఫిబ్రవరి 23న దరఖాస్తులను ఆహ్వానించిన విషయం విదితమే. ఆ నోటిఫికేషన్ మేరకు ఇప్పటికే మద్యం సరఫరా చేస్తున్న 45 కంపెనీలు 218 కొత్త రకాల మద్యం బ్రాండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. తెలంగాణలో తొలిసారి 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకు 47 కొత్త కంపెనీలు సంసిద్ధత వ్యక్తం చేశాయి. లిక్కర్ కంపెనీల నుంచి మార్చి 15 వరకు దరఖాస్తులు తీసుకుంటామని తొలుత స్పష్టం చేసిన టీజీబీసీఎల్.. ఆ తర్వాత ఆ గడువును ఏప్రిల్ 2 వరకు పొడిగించింది.

## ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ ఉద్యోగి

అబిడ్స్, ఏప్రిల్ 8 అమృత్ తెలంగాణ:ఇంట్లో విద్యుత్ మీట ర్‌లో అవకతవకలకు పాల్పడ్డావంటూ వి ద్యుత్ వినియోగదారుడిని బెదిరించి 20,000 రూపాయలను వసూలు చేయడా నికి ప్రయత్నించిన ఓ విద్యుత్ అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు మంగళ వారం సాయంత్రం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధ ర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆసిఫ్‌నగర్ జిర్రా లో నివసించే ఉమర్ ఇంట్లో విద్యుత్ మీటర్‌కు తీగలు మార్చాడు. దీనిని గమనించిన మంగల్ హాట్ సబ్ స్టేషన్ కు చెందిన అబ్దుల్ రెహమాన్ అనే ఆర్టిజన్ మీటర్లో అవకతవకలకు పాల్పడ్డావని బెదిరించాడు. తనకు 20 వేల రూపాయలు ఇస్తే మీటర్‌ను సరి చేస్తానని ఓమర్‌కు చెప్పాడు. దీంతో మంగళవారం సాయంత్రం ఉమర్ 20వేలను అబ్దుల్ రెహమాన్‌కు ఇస్తుం డగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకు న్నారు. అనంతరం మంగల్‌హాట్ సబ్‌స్టేషన్‌లో విచా రణ చేపట్టారు. లంచాలు అడిగితే ఫిర్యాదు చేయాలని డీఎస్పీ గంగసాని శ్రీధర్ చెప్పారు.

# అసెంబ్లీలో పూలే విగ్రహం పెట్టాల్సిందే..





హైదరాబాద్, ఏప్రిల్ 8.అమృత్ తెలంగాణ: రాష్ట్ర అసెంబ్లీలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఈ నెల 11న ఆయన జయంతిలోగా విగ్రహ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇదే డిమాండ్‌తో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మంగళవారం బీసీ దీక్ష చేపట్టారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ (టీపీఎఫ్) సంయుక్తంగా నిర్వహించిన ఈ దీక్షా శిబిరానికి వేలాది మంది బీసీలు, ప్రజలు తరలివచ్చారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలోబీసీ నేతలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు. బీసీల కోసం పోరాడుతున్న ఎమ్మెల్సీ కవితకు బీసీలకు చెందిన ఆటోవాలాలు, హమాలీ కార్మికులతోపాటు న్యాయవాదులు, డాక్టర్లు, వృత్తిదారుల సంఘాల నేతలు సంఘీభావంగా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ దీక్షను ఉద్దేశించి కవిత మాట్లాడారు. ఏఐ అంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కాదని, అనుముల ఇంటెలిజెన్స్ అని ఎమ్మెల్సీ కవిత ఎద్దేవా చేశారు. ఈ అనుముల ఇంటెలిజెన్స్‌తోనే రాష్ట్రానికి ప్రమాదం ఉన్నదని, ఇప్పటికే రాష్ట్రంలో విధ్వంసం సృష్టిస్తున్నని, అనుముల ఇంటెలిజెన్స్ పకకు జరిగితే తప్పా రాష్ట్రం బాగుపడే పరిస్థితి కనిపించడం లేదని చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన రెండు బీసీ బీసీల స్థితి ఏమిటో ప్రభుత్వమే చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ బిల్లులు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయా? లేదా? రాష్ట్రపతికి పంపారా? అని నిలదీశారు. ఈ బిల్లుల విషయంలో అవసరమైతే ఢిల్లీలో నిరవదికగా దీక్షలకు కూర్చుందామని పిలుపునిచ్చారు. దేశంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుతో 50 శాతం రిజర్వేషన్ పరిమితి తొలగిందని, 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించినా కోర్టులు అడ్డుకోలేవని తెలిపారు.

కేంద్రం మెడలు వంచాలంటే ఉద్యమాలే మార్గం

కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాలంటే ప్రజా ఉద్యమాలే మార్గమని చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన రాజస్థాన్‌లో దళిత నేత, ప్రతిపక్ష నేత టికారాం జుల్లి శ్రీరామనవమి రోజు రాముడి గుడికి వెళ్తే, ఆ గుడి మైల పడిందని సంప్రోక్షణ చేశారని, అటువంటి దౌర్భాగ్యమైన పరిస్థితి దేశంలో ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకే కాదు బీసీలకు కూడా సమాజంలో అనేక సందర్భాల్లో ఇప్పటికీ అవమానాలు జరుగుతున్నాయని, ఇవి సమాజానికి మంచిది కాదని, వీటిని రూపుమాపడానికి నడుంబిగించాలని కవిత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆట, పాటలతోపాటు దీక్షా ప్రాంగణ పరిసరాలు మార్మోగాయి. అనంతరం ముఠా అయాన అనే 8 ఏండ్ల చిన్నారి అందించిన నిమ్మరసం సేవించిన ఎమ్మెల్సీ కవిత దీక్ష విరమించారు. కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కిశోర్‌గౌడ్, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రాంచందర్‌రావు , కో కన్వీనర్ బొల్ల శివశంకర్, ఆలకుంటల హరి, టీజీపీఎస్సీ మాజీ సభ్యుడు సుమిత్ర తనోబా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముఠా జైసింహ, నివేదిత సాయన్న, ఆశిష్‌యాదవ్, తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, శ్రీధర్‌రావు, ప్రశాంత్ అనంతుల, మారేపల్లి మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఎ ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్.. కేటీఆర్ తీవ్ర విమర్శలు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని మేము అనొచ్చు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఏఐ వీడియోల పేరుతో తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది. నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలి అని కేటీఆర్ అన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు. ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా..? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా..? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# హనుమాన్ శోభాయాత్రకు పకడ్బందీ ఏర్పాట్లు: సీపీ

ఏప్రిల్ 8.అమృత్ తెలంగాణ: ఈనెల 12న జరగనున్న శ్రీ వీరహనుమాన్ విజయయాత్ర(శోభాయాత్ర) సందర్భంగా మంగళవారం హైదరాబాద్ పోలీస్ అధికారులతో సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో జరిగిన విజయయాత్ర సందర్భంగా జరిగిన సంఘటనలు, బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించి వాటి అనుభవాల నేపథ్యంలో ఈసారి యాత్రను విజయవంతం చేయడానికి కావలసిన సూచనలు చేశారు. చిన్న ఊరేగింపులు అనుసంధానమయ్యే కూడళ్ల వద్ద , మతపరమైన ప్రదేశాల వద్ద, సమస్యాత్మకమైన ప్రాంతాల్లో ప్రత్యేక అదనపు బలగాలను మోహరించి నిరంతరం నిఘా కొనసాగించాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో లా అండ్ ఆర్డర్ అడిషనల్ కమిషనర్ విక్రమ్ సింగ్ మాన్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ చైతన్యకుమార్, ఐటీ సెల్ డీసీపీ పుష్ప మరియు వర్చువల్‌గా జోనల్ డీసీపీలు, ఏసీపీలు, ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు.



# దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు.. ఆ ఐదుగురికి ఉరి శిక్ష ఖరారు



అమృత్ తెలంగాణ: దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో గతంలో ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన తీర్పునే తెలంగాణ హైకోర్టు ఖరారు చేసింది. పేలుళ్ల కేసులో దోషులుగా ఉన్న ఆ ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు విధించిన ఉరిశిక్షను సమర్థించింది. బాంబు పేలుళ్ల కేసులో దోషులుగా తేలిన ఐదుగురికి ఎన్ఐఏ కోర్టు 2016లో ఉరిశిక్ష విధించింది. ఆ శిక్షను రద్దు చేయాలని కోరుతూ దోషులు తెలంగాణ హైకోర్టులో అప్పీల్ పిటిషన్ దాఖలు చేశారు. దోషుల అప్పీల్ పిటిషన్‌పై ఇప్పటికే విచారణ జరిపిన హైకోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. దోషుల పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు తెలిపింది. కాగా దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ బస్టాప్‌లో, మిర్చిపాయింట్ వద్ద జరిగిన జంట పేలుళ్లలో 18 మంది మరణించారు. 131 మంది గాయపడ్డారు. ఐదుగురు నిందితులకు ఎన్ఐఏ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ 2016 డిసెంబర్ 13న తీర్పు చెప్పింది. ఐదుగురు ముద్దాయిలు ఈ తీర్పును రద్దు చేయాలని హైకోర్టులో అప్పీలు చేశారు. ఇటీవల విచారణ పూర్తి చేసిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కే లక్ష్మణ్, జస్టిస్ పీ శ్రీసుధతో కూడిన ధర్మాసనం మంగళవారం తీర్పు చెప్పింది. అయితే ప్రధాన నిందితుడు మహమ్మద్ రియాజ్ అలియాస్ రియాజ్ భత్కల్ ఇంకా పరారీలోనే ఉన్నాడు.

# ఆ భూములు అటవీ శాఖవే!



వరంగల్, ఏప్రిల్ 8 .అమృత్ తెలంగాణ: హనుమకొండ జిల్లాలోని దేవునూరు ఇనుపరాతి గుట్ట భూములు అటవీ శాఖవేనని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అంగీకరించారు. దేవునూరు ఇనుపరాతి గుట్ట భూములు అటవీ శాఖ పరిధిలో ఉన్నందునే అందులోకి వెళ్లేవారిని ఆ శాఖ అడ్డుకుంటున్నదని 'నమస్తే తెలంగాణ' పేర్కొన్న విషయాన్ని ఆయన ఒప్పుకొన్నారు. అటవీశాఖ ఆధీనంలోని భూముల్లో రైతుల పట్టా భూములు ఉన్నాయనేది తేల్చేందుకు ఇటీవల నిర్వహించిన సర్వే నివేదికకు అటవీ శాఖ ముఖ్య ప్రధాన సంరక్షణ అధికారి(పీసీసీఎఫ్) ఇంకా ఆమోదం తెలపలేదని కడియం ధ్రువీకరించారు. రైతుల పట్టా భూముల విషయమై రెవెన్యూ, అటవీ శాఖలు ఇటీవల చేపట్టిన సంయుక్త సర్వే నివేదికను జిల్లా అధికారులు పీసీసీఎఫ్‌కు పంపించారని తెలిపారు. అయితే, దీనిపై తుది అనుమతులు రాకపోవడంతోనే ఆ భూముల్లోకి ఎవరూ రాకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని వివరణ ఇచ్చారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం లేకనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికార పార్టీలోకి ఫిరాయించిన కడియం తెలిపారు. దేవునూరు ఇనుపరాతి గుట్ట అటవీ భూములను ఇటీవల కొందరు బుల్డోజర్లతో చదును చేసేందుకు ప్రయత్నించడం, అటవీశాఖ అధికారులు వారిని అడ్డుకోవడం, ఆ తర్వాత జరిగిన పరిణామాలపై 'నమస్తే తెలంగాణ'లో వరుస కథనాలు వచ్చిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తనపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు కడియం శ్రీహరి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ౌ% ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం, నారాయణగిరి గ్రామాలకు చెందిన రైతులు ఆ భూముల విషయమై తనను ఆశ్రయించి న్యాయం చేయాలని కోరారని తెలిపారు. అందువల్ల తాను హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు ఈ విషయమై లేఖ రాశానని అంగీకరించారు. రెవెన్యూ, అటవీ శాఖల ఆధ్వర్యంలో జాయింట్ సర్వే చేసి, హద్దులు నిర్ధారించి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను తాను కోరానని చెప్పారు. రెండు శాఖల సంయుక్త సర్వే నివేదికలో 3,955 ఎకరాలు అటవీ శాఖ ఆధీనంలో ఉన్నదని తేలినట్టు కడియం అంగీకరించారు. జాయింట్ సర్వే నివేదికలో 23 మంది రైతులకు 43.38 ఎకరాల పట్టా భూమి ఉన్నట్టు తేలిందని, దీనిపై పీసీసీఎఫ్ నుంచి రావాల్సిన అనుమతి పెండింగ్‌లో ఉన్నదని వివరణ ఇచ్చారు. రైతుల పట్టా భూములుగా పేర్కొంటున్న 43.38 ఎకరాలు.. అటవీ శాఖ ఆధీనంలో ఉండటంతో పీసీసీఎఫ్ నుంచి అనుమతి వచ్చే వరకు అందులోకి ఎవరూ రావొద్దని ఆ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారని చెప్పారు. రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయ లేమితో మొదలైన సమస్యను ప్రభుత్వపరంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు.

# లష్కర్ జిల్లా సాధనకు కృషి



సికింద్రాబాద్, ఏప్రిల్ 8 :అమృత్ తెలంగాణ: లష్కర్ జిల్లా సాధనకు తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. మంగళవారం లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధుల బృందం బంజారాహిల్స్‌లోని ఆమె నివాసంలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకు బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ రాష్టంలో పలు నూతన జిల్లాలను ఏర్పాటు చేశారాని కవిత గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని.. అప్పుడు తప్పకుండా సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తానని కవిత హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాయడంతో పాటు వచ్చే అసెంబ్లీ సమావేశంలో కౌన్సిల్‌లో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని లష్కర్ సాధన సమితి ప్రతినిధులకు ఆమె హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాధం బాలరాజ్ యాదవ్, శైలందర్, సునీల్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, అశోక్ చారి, కృష్ణ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను సక్సెస్ చేద్దాం..

కాప్రా ఏప్రిల్ 8:అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ రజతోత్సవంలో భాగంగా ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. సైనిక్‌పురిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకతను వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని అన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గవ్యాప్తంగా గులాబీ జెండాను ఎగురవేయాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున వరంగల్ సభకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన విఫలమైందని బండారి లక్ష్మారెడ్డి విమర్శించారు. హైడ్రా పేరుతో పేద ప్రజల జీవితాలను నాశనం చేసిందని.. భూముల అమ్మకాల పేరుతో మూగజీవాల ఉసురు పోసుకున్నాడని మండిపడ్డారు. ఆ మూగజీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవని అన్నారు. రుణమాఫీ చేస్తానని చెప్పి సగం రుణం మాఫీ చేసి చేతులు ఎత్తేసిందని పేర్కొన్నారు. వానాకాలం రైతుబంధు ఎగ్గొట్టిన సొమ్ములు రూ. 13వేల కోట్లు, రుణమాఫీ చేసింది రూ. 14వేల కోట్లు అని చెప్పారు. అంటే రైతుబంధును ఎగ్గొట్టి సగం రుణమాఫీ చేసిందని దుయ్యబట్టారు.

# హైదరాబాద్‌లో ఆటో డ్రైవర్ దారుణ హత్య

సైదాబాద్, ఏప్రిల్ 8 :అమృత్ తెలంగాణ: అనుమానాస్పద స్థితిలో ఆటో డ్రైవర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ ఘటన సంతోష్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కోలా సత్యనారాయణ కథనం ప్రకారం.. బండ్లగూడకు చెందిన మహమ్మద్ అస్లాం (22) వృత్తి రీత్యా ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన అస్లాం సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బండ్లగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ కొనసాగిస్తుండగా, సంతోష్ నగర్ డిబిషా దర్గా సమీపంలోని స్మశాన వాటిక వద్ద రక్తపు మడుగులో యువకుడు పడినట్లు సంతోష్ నగర్ పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని రక్తం మడుగులో పడి ఉన్న యువకుడిని ఆటో డ్రైవర్ అస్లాంగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. అస్లాం హత్యకు ఫైజల్ అనే వ్యక్తి కారణమంటూ మృతుడి తల్లి రెహనా బేగం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు హత్యకు గల కారణాలపై విశ్లేషిస్తున్నామని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

# అర్లీకే లో సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ విఠల్ రెడ్డి,



సన్న బియ్యాన్ని అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని అర్లీ,కే గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేసిన మాజీ శాసనసభ్యులు జీ విఠల్ రెడ్డి. బిజెపి ప్రభుత్వం మా కేంద్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని చెబుతున్నారు. మన తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ టాక్స్ ల ద్వారా వెళుతున్న డబ్బు రూపాయి అయితే అందులోంచి మన తెలంగాణ రాష్ట్రంకు ఇచ్చేది 40 పైసలు మాత్రమే మిగిలిన డబ్బులు మొత్తం బిజెపి ప్రభుత్వం పాలిత రాష్ట్రాలలో ఉపయోగిస్తున్నారు. నిన్ననే మళ్ళీ సిలిండర్ పై 50 రూపాయలు పెట్రోల్ పై రెండు రూపాయలు కేంద్ర ప్రభుత్వం ధరలు పెంచి సామాన్య మానవుడికి నడ్డి విరుస్తుందని అన్నారు. సన్నం బియ్యం పథకాన్ని అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కి నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి గ సీతక్క కు ముధోల్ నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు , మాజీ జడ్పీ చైర్మన్ జుట్టు అశోక్, భోజరం పటేల్, ఖదీర్, చంద్యాల మురళి, మక్బూల్, మాజీ సర్పంచ్లు రమణ గౌడ్, రజిని సుధాకర్, తదితరులు పాల్గొన్నారు




సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నాయకులు

# గొల్ల మాడలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్.... పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు సమతా సుదర్శన్,




గొల్ల మాడలో జై బాపు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 8అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలం లోని గొల్లమాడ గ్రామంలో జరిగిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ రెడ్డి, కార్యక్రమంలో భాగంగా సమత సుదర్శన్, మాట్లాడుతూ గాంధీ, అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా ఉండాలని రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని బిజెపి ఆర్ఎస్ఎస్ కలిసి రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నాయని రాజ్యాంగాన్ని మారుస్తే జరిగే నష్టాల గురించి బడుగు బలహీన వర్గాలకు చాలా అన్యాయం జరుగుతుందని ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కోల్పోతామని,బిజెపి జరిపే కుట్రలను తిప్పికొట్టాలని ప్రతి గ్రామ గ్రామాన ప్రతి వ్యక్తికి ఈ విషయాలు తెలియజెప్పి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్ రెడ్డి,బోజరాం పటేల్,మాజీ జడ్పీ చైర్మెన్ జుట్టు అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, రాంపూర్ మాజీ సర్పంచ్ గోవింద్ రెడ్డి,గంగారెడ్డి,ఉమామహేశ్వర్,గొల్లమాడ మాజీ సర్పంచ్ రాజేశ్వర్, ,రతన్,ముత్యం, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు

# మనస్థాపానికి గురై ఉరి వేసుకొని మృతి



మనస్తపంతో మృతి చెందిన సోమన్న,

నిర్మల్ ఏప్రిల్ 8 ( అమృత్ తెలంగాణ) నిర్మల్ జిల్లా కేంద్రంలోని నిర్మల్ పట్టణంలో గల గొల్లపేట ఎస్సీ కాలనీ నివాసి పట్ల సోమన్న తండ్రి మల్లయ్య వయస్సు 52 గత కొన్ని సంవత్సరాల నుండి గొల్లపేటలో నివాసం ఉంటూ నాలుగు చక్రాల వాహనాన్ని నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్న ఇతనికి భార్య ఇద్దరు సంతానం కలదు సోమవారం రాత్రి సమయంలో మనస్థాపానికి గురై ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందడం జరిగింది విషయాన్ని తెలుసుకున్న పోలీస్ స్టేషన్ సిఐ ప్రవీణ్ కుమార్ ఘటన స్థలానికి చేరుకొని వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరిగింది పూర్తి వివరాలు తెలియవలసి ఉంది

# నర్సాపూర్ (జి) : భామ్నిబి లో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం



బమ్ని బి లో జై బపు జై భీమ్ జై స0విధన్ కార్యక్రమం

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఏప్రిల్ 8 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని బామ్ని బి లో నిర్వహించిన కార్యక్రమంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్, రెడ్డి అన్నారు. టిపిసిసి, శ్రీహరిరావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని బమిని గ్రామంలో జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలకు భారత రాజ్యాంగం గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ అజీమ్, మాజీ ఎంపీపీ రేఖ రమేష్, గోవింద్ రెడ్డి,ఉమామహేశ్వర్, దేవేందర్, నారాయణ, రవి, సాయినాథ్ లు వున్నారు నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిధులతోనే సన్న బియ్యం పంపిణీ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించి న ఎమ్మెల్యే రామారావు పటేల్

అమృత్ తెలంగాణ: రేషన్ బియ్యం ఇచ్చేది కేంద్రమేనని, కేంద్ర ప్రభుత్వం నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తుందని బిఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 8 అమృత్ తెలంగాణ బైంసా మండలంలోని పాంగ్రి గ్రామంలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం ట్రాన్స్పోర్ట్ నిధులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు పెట్టేది కేంద్రమేనని ఆయన అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఉపాధి హామీ ద్వారా కేంద్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులు ఇస్తుందన్నారు. పాంగ్రీ గ్రామ అభివృద్ధికి పాటుపడతానని, తక్షణమే సిసి రోడ్ల నిర్మాణానికి 25 లక్షల రూపాయల నిధులు వెచ్చించనున్నట్లు చెప్పారు. మా గ్రామానికి ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే పట్టించుకో విధంగా ఏడుసార్లు రావడం జరిగిందని, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పటేల్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు చెప్పారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతించి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, మాజీ సర్పంచులు ఆనందరావు పటేల్, రాందాస్, నాయకులు బాలాజీ పటేల్, రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి కొనుగోళ్లకు రెడీ




నిర్మల్, ఏప్రిల్ 8:అమృత్ తెలంగాణ: యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను ప్రారంభించేందుకు యంత్రాంగం సిద్ధమవుతున్నది. సన్నరకం, దొడ్డరకం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు వేరువేరుగా సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఇటీవలే కలెక్టర్ అభిలాష అభినవ్ కూడా కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టాలని ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. కేంద్రాల నిర్వాహకులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చి సెంటర్లను ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో మంగళవారం నుంచి శిక్షణ ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తం గా ఇప్పటి వరకు కోతలు ప్రారంభం కాలేదు. మరో రెండు వారాల్లో లోకేశ్వరం, కుంటాల, సారంగాపూర్, లక్ష్మణచాంద మండలాల్లో కోతలు ఊపందుకుని ధాన్యం కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నది.

గన్నీ బ్యాగుల కొరత

గన్నీ బ్యాగుల కొరత ప్రధాన సమస్యగా మారిం ది. 40 లక్షల వరకు గన్నీ బ్యాగులు అవసరమవుతా యి. ప్రస్తుతం జిల్లాలో కేవలం 12.60 లక్షలు మాత్ర మే అందుబాటులో ఉన్నాయి. వచ్చే పది రోజుల్లో దా దాపు 28 లక్షల గన్నీ బ్యాగులను సేకరించడం అధికారులకు సవాల్గా మారనున్నది. గన్నీ బ్యాగుల సేకరణ ఆలస్యమైతే కొనుగోళ్ల ప్రక్రియకు ఇబ్బందులు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మి ల్లులకు కస్టమ్ మి ల్లింగ్ కోసం తరలించేందుకు పకడ్బందీ ఏర్పా ట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపర్చి విక్రయించిన రైతులకు సకాలంలో వారి బ్యాంకు ఖాతాల్లో డ బ్బులు జమ అయ్యేలా చూడనున్నా రు.

# న్యాయవాదులు నూతి సురేష్, ముజ్తుజ్ అలీ,కృష్ణల పై జరిగిన దాడికి నిరసనగా కోర్టు విధులు బహిష్కరించిన ఖానాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు




అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ ఖానాపూర్ : బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సురేష్ మరియు న్యాయవాదులు మాట్లాడుతూ తెలంగాణ లో ఇద్దరు న్యాయవాదులు గోదావరిఖని కి చెందిన న్యాయవాది నూతి సురేష్ రంగారెడ్డి కి చెందిన ముజ్తా అలీ, మరియు ఆంధ్ర భీమవరం కు చెందిన కృష్ణ లను వివిధ సంఘటనలలో జరిగిన క్రూరమైన దాడులను ముక్త కంఠంతో ఖండిస్తున్నామని న్యాయం కోసం నిరంతరం పోరాటం చేసి న్యాయవాద మిత్రుల పై తరచు దాడులు జరగటం హేయమైనదని వీలైనంత త్వరగా న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సురేష్ కుమార్, ఏజిపి అసిఫ్ అలీ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి రాజలింగం,వెంకట మహేంద్ర, బశెట్టి శివ,కమలాకర్,షబ్బీర్ పాషా,సలీం ఖాన్,సిలివేరి వేణు,భూమి రవి,ఎర్ర రవి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం ద్వారా నిరుపేదలకు ఎంతో లబ్ది చేకూరుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.



అమృత్ తెలంగాణ ఖానాపూర్ న్యూస్ :మంగళవారం ఖానాపూర్ మండలం తర్లపాడు గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ దంపతుల ఇంట్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలెక్టర్ ముచటిస్తూ, వృత్తి, వారి పిల్లల చదువుకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. పల్లెర్ల సుజాత, రాజేశ్వర్ ఇంట్లో ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో తయారుచేసిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి తినడం ఆనందాన్ని కలిగించింది అన్నారు. సన్నబియ్యం నాణ్యత, రుచికి సంబంధించిన వివరాలను పలువురు లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలెవరు ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన బియ్యాన్ని దళారులకు అమ్మవద్దని సూచించారు. రేషన్ బియ్యం తినడం ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. అర్హులైన గ్రామస్తులంతా ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటికీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఎంపీడీవో కార్యాలయంలో తమ దరఖాస్తులు సమర్పించాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలు పొంది స్వయం ఉపాధిని పొందాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామన్నారు. సన్నబియ్యం లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఇంటికి కలెక్టర్, అధికారులు భోజనానికి రావడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా కలెక్టర్ కు, కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఎస్సీ కాలనీలో పర్యటించిన కలెక్టర్ కాలని వాసుల సౌకర్యాలను, వారికి ఉన్న సమస్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యల వివరాలను కాలనీవాసులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తామని కాలనీ వాసులకు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్నకళ్యాణి, ఖానాపూర్ తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, పంచాయతీ కార్యదర్శి రాజ్వనా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల బీభత్సం ములుగు జిల్లాలో వడగండ్ల వాన బీభత్సం

మహబూబాబాద్/ములుగు, ఏప్రిల్ 8 :అమృత్ తెలంగాణ: ములుగు జిల్లాలో వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. సోమవారం సాయంత్రం ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల ఈదురుగాలులు ఉధృతంగా వీయగా ములుగు జిల్లావ్యాప్తంగా ఉ రుములు, మెరుపులతో భారీ వర్షం కురవగా గోవిందరావుపేట, మంగపేట మండలాల్లో తీవ్ర ప్రభావం చూపింది. మంగపేట మండలంలోని నర్సింహసాగర్, మల్లూరు గ్రామాల శివార్లలో వెయ్యి ఎకరాల్లో కోత దశకు వచ్చిన మేల్, ఫిమేల్ రకం వరికి తీవ్ర నష్టం వాటిల్లింది. వడగండ్ల ధాటికి గింజలన్నీ నేల పాలయ్యాయి. మిగతా చోట్ల సాధారణ వరి, మక్కజొన్న చేలు నేలవాలాయి. కల్లాల్లో ఆరబోసుకున్న మిర్చి కూడా తడిసి ముద్దయి రంగు మారిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గాలి దూమారంతో మిర్చిపై వరదాలు కప్పేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ములుగు జిల్లాకేంద్రంలో గంటన్నర పాటు ఈదురుగాలులతో వర్షం పడడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గోవిందరావుపేట, పస్రాలో గాలివాన బీభత్సానికి ఇంటిపై ఉన్న రేకులు ఎగిరిపోయి వస్తు సామగ్రి చెల్లాచెదురైంది. ఇక మహబూబాబాద్ జిల్లాకేంద్రంతో పాటు కేసముద్రం, కురవిలోనూ వడగండ్ల వాన పడింది. గాలివానతో జిల్లాలో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వరంగల్ జిల్లా ఖానాపురంలో ఈదురుగాలులకు పాకాల-చిలుకమ్మనగర్ మధ్య అటవీ ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు నేలవాలడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

# సామాజిక అంశాలపై జిల్లా షి టీమ్ మరియు బరోసా సిబ్బంది ద్వారా విద్యార్థులకు అవగాహన






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండలం జామ్ లో గల TGWRS లో షి టీం వారితో కలసి మహిళల రక్షణ చట్టాలపై షీ టీం విధుల గురించి, మరియు మానవ అక్రమ రవాణా గురించి, ఈవ్ టీజింగ్, పోక్సో వంటి నేరాలపై అవగాహన కల్పించటం జరిగింది. కార్యక్రమం భాగంగా ఎస్.ఐ పెర్సిస్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఫోన్లు ఎక్కువగా వాడకుండా చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల మరియు విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. పాఠశాలలో ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థులు గుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. హోవిద్యార్థుల ఉన్నత చదువులు చదివి ఉన్నంత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. మీ విద్యాసంస్థ పరిసరాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. భద్రతా పరమైన ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు.

మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, మీ విద్యాసంస్థ లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్, జిల్లా షి టీమ్ ఇంచార్జ్ మహిళా ఎస్ఐ పెర్సిస్ మరియు షి టీమ్ సిబ్బంది రాధిక , రజిత, భరోసా సిబ్బంది సుకన్య, ఉమా భారతి. మరియు 393 మంది విద్యార్థులు పాల్గొన్నారు

# మా భూమి రథయాత్ర ను విజయవంతం చేద్దాం

**బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కలల శ్రీనివాస్**

**బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ,డీఎస్ పీ ఆద్వర్యంలో జరిగే మా భూమి బహిరంగ సభ కరపత్రాల ఆవిష్కరణ..**



కరపత్రాలు విడుదల చేస్తున్న బీసీ సంఘం నాయకులు

ఆదిలాబాద్ : అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ తెలంగాణ లో బీసీ,ఎస్సి, ఎస్టీ మైనార్టీ,అగ్రవర్ణ పేదల రాజ్య స్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ చేపట్టే 1లక్ష కిలో మీటర్ల మా భూమి రథయాత్ర విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కలల శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో మాభూమి కరపాత్రలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14 ఆదిలాబాద్ డైట్ మైదానంలో బహిరంగ సభ ఉంటుంది. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రకులాల పేదలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తెలంగాణ లో 90 శాతం గల యస్సి బీసీ ఎస్టీ పిడిత ప్రజల రాజ్యాధికారం కోసం ప్రజలను చైతన్య పరుస్తూ తమ సొంత కళ్ల పై తమ రాజ్యం సాదించుకోవడానికే ఈ మా భూమి రథయాత్ర ను డియస్పి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ ప్రారంభించడం జరుగుతుంది అని జనాభా ప్రతిపదికన న్యాయం చెయ్యకుండా ప్రజలను మోసం చేస్తున్న ఈ పార్టీలను ప్రజల ముందు ఎండగట్టెందుకే ఈ రథయాత్ర అని మహనీయులు కలలు కన్న రాజ్యం సాధించుకొనుటకు అన్ని సబ్బండా వర్గాల ప్రజలు భాగస్వామ్యం అయ్యి కలసి మా భూమి రథయాత్ర విజయవంతం చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కాల దత్తు, బీసీ సంఘం నాయకులు సుకుమార్ పెట్కులే, రవి, సాంబన్న, శ్రీనివాస్, ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు అగ్గిమల్ల గణేష్, తలమడుగు అధ్యక్షులు నవీన్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి గంగన్న,రాంచందర్, శ్రీనివాస్, విను కుమార్, గోవర్ధన్,శ్రీధర్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

# తలమడుగు మండలం ఖోడద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం, కిచెన్, స్టార్ రూమ్ పరిశీలించిన అనంతరం AI ద్వారా అందిస్తున్న విద్యా బోధనను విద్యార్థులు ఎలా ఉపయోగించుకుంటున్నారో పరిశీలిస్తూ విద్యార్థికి కూడికలు, తీసివేతలు ఎలా చేయాలో దగ్గరుండి బోధించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.







అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రభుత్వం ప్రాథమిక విద్య బలోపేతం చేయుటకు ప్రాథమిక పాఠశాలలో వెనకబడిన 3, 4, 5 తరగతుల విద్యార్థులకు బేసిక్ మ్యాథ్స్, ఇంగ్లీష్ నేర్చుకోవడంతో పాటు వారిలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఏఐ భోదన ఎంతో సహాయకారిగా పని చేస్తుందని, అందుకు ఉపాద్యాయులు విద్యార్థులకు దగ్గరుండి నేర్పించాలని ఆన్నారు. ఏఐ ఆధారిత విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద వహించాలన్నారు. ఈ సందర్భంగా దాదాపు 45 నిమిషాల పాటు విద్యార్థులతో గడిపి దగ్గరుండి ఎలా చేయాలో నేర్పించారు. అంతకుముందు మధ్యాహ్నం భోజనం నాణ్యత ప్రమాణాలు మెనూ ప్రకారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. స్టోర్ రూం, కిచెన్ పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తహసీల్దార్, ఎంఈఓ, తదితరులు పాల్గొన్నారు జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మనుగడ సాధ్యం:ఆత్రం సుగుణక్క

అమృత్ తెలంగాణ ఉట్నూర్ న్యూస్ : రెబ్బెన: రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే మనుగడ సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.కుమురంభీమ్ జిల్లా,రెబ్బెన మండలం,గంగాపూర్, తుంగెడ, పాస్ పల్లి గ్రామాల్లో మంగళవారం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుగుణక్క మాట్లాడుతూ.. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంటులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను కాంగ్రెస్ పార్టీ దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. వాడవాడలో ఇంటింటికి మన రాజ్యాంగ అవశ్యకతను తెలుపుతూ మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలను,రాజ్యాంగాన్ని చేత పట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరకంగా నిరసనలు తెలిపి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామని చెప్పారు.జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం విధానాలను










రూపొందిస్తుందని,రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసీ కుల గణన, ఎస్సీ


# సేంద్రియ ఎరువులపై రైతుల ఆసక్తి..

వాంకిడి, ఏప్రిల్ 8 :అమృత్ తెలంగాణ: సేంద్రియ ఎరువులపై మండల రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. రసాయనిక ఎరువులతో కలిగే అనర్థాలను గుర్తించి సేంద్రియ ఎరువుల వినియోగంపై మగ్గు చూపుతున్నారు. వానకాలం సీజన్ సమీస్తుండటంతో పంట పొలాలకు రైతులు పశువుల పేడను ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. కృత్రిమ ఎరువులు కొనడానికి భారం అవుతున్న ప్రస్తుత తరుణంలో సేంద్రియ ఎరువులను మండలంలోని గ్రామీణ ప్రాంతాల నుంచి కొనుగోలు చేసేందుకు కూడా రైతులు వెనకాడడం లేదు. ప్రస్తుతం ట్రాక్టర్ పశువుల పేడ రూ.3 వేల నుంచి



5 వేల వరకు పలుకుతుంది. ధరసైతం అందుబాటులో ఉండడం, రైతులకు మంచి ఫలితాలు ఇస్తుండంతో దీనికి ప్రధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తున్నది.

# సంఘ విద్రోహ శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..





కోటపల్లి, ఏప్రిల్ 08: అమృత్ తెలంగాణ:సంఘ విద్రోహ శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్ అన్నారు. కోటపల్లి ఎస్ఐ రాజేందర్, సిబ్బందితో కలిసి తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు గ్రామమైన వెంచపల్లిలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాణహిత నదీ తీరంలో పడవలు నడిపే యజమానులు, మత్స్యకారులతో మాట్లాడారు. సరిహద్దులలో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరించినా, కదలికలలో తేడా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సరిహద్దు గుండా రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులతో మాట్లాడి వారి వివరాలు నమోదు చేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణ సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. సైబర్ మోసాలు జరుగుతున్న తీరు, నేరాల నియంత్రణ చర్యలను వివరించారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణకు సహరించాలని, గ్రామాల్లో మత్తు పదార్థాల విక్రయాలు జరిగినా, సేవించినా తమకు సమాచారం అందించాలన్నారు. మహిళ భద్రతకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ఉల్లంగిస్తే చర్యలు తప్పవన్నారు. గ్రామంలో సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



ఆదిలాబాద్ :అమృత్ తెలంగాణ: ఈ నెల 27న వరంగల్‌లోనిర్వహించేబీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం బోథ్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తలు నాయకులు, సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని, గ్రామాల్లో గులాబీజెండాను ఎగురేయాలని సూచించారు.15 నెలల కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని విమర్శించారు. రైతులతోపాటు అన్ని వర్గాల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత నెలకుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.

# ఆదాయమే తప్ప.. సౌకర్యాలు పట్టవా?

ఆదిలాబాద్, ఏప్రిల్ 8ఃఅమృత్ తెలంగాణ: ఎండలు మండుతున్నాయి. సోమవారం 41 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ మార్కెట్ యార్డు నంబర్-2 ఆవరణలో ప్రతి సోమవారం ఎడ్ల అంగడి జరుగుతుంది. ఈ అంగడికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి రైతులు ఎడ్లను అమ్మడానికి, కొనుగోలు వాహనాల్లో తీసుకొస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విక్రయాలు కొనసాగుతాయి. వందల సంఖ్యలో ఎడ్లను వాహనాల్లో తీసుకొస్తారు.. కరీంనగర్ జిల్లాతోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన రైతులు తమకు కావాల్సిన పశువులను కొనుగోలు చేసి తీసుకెళ్తారు. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అంగడిలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. రైతులు, పశువులకు తాగునీటి సౌకర్యం, నీడ, రైతులు సేద తీరడానికి వసతులు కల్పించాలి తమకు కావాల్సిన ఎడ్ల కోసం మార్కెట్ యార్డు కలియతిరిగి ఎండవేడితో అలసిపోతారు. వేడిని భరించలేక రైతులు ఎడ్లబండ్లకు కవర్లు కట్టుకుంటు ఉపశమనం పొందుతున్నారు. కనీసం మంచినీటి సౌకర్యం లేకపోవడంతో వాటర్ బాటిళ్లను కొనుగోలు చేస్తున్నారు.



మూగజీవాలు మాత్రం మండుటెండలో విలవిలలాడుతున్నాయి.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రిఫైనరీ యూనిట్ ఏర్పాటుచేయాలి

అశ్వారావుపేట, ఏప్రిల్ 8:అమృత్ తెలంగాణ: ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఆయిల్‌పాం సాగు విస్తరణ భారీగా పెరగటం వల్ల క్రూడాయిల్ ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని అశ్వారావుపేట లేదా దమ్మపేట మండలం అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీలో రిఫైనరీ(నూనె శుద్ధి) యూనిట్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆయిల్‌పాం రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తుంబూరు ఉమామహేశ్వర్‌రెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య ఆయిల్‌ఫెడ్ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. దీంతోపాటు 2016-2020 మధ్య ఆఫ్ టైప్ ఆయిల్‌పాం మొక్కలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని, ఐఐఓపీఆర్ ద్వారా ఆయిల్‌పాం పరిశోధనా కేంద్రం, ప్రత్యేక ఆయిల్‌పాం బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు.

# వాలంటీర్లపై పవన్ కల్యాణ్ ఘాటు వ్యాఖ్యలు



అమరావతి, అమృత్ తెలంగాణ: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవహారం రాజకీయాల్లో ఎప్పటికప్పుడు చర్చకు రాబోతుంది. తాజాగా, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వాలంటీర్లపై మరొకసారి కీలక వ్యాఖ్యలు చేసిన తీరు సామాన్య జనాన్ని, రాజకీయ రంగాన్ని ఆందోళనలో ముంచింది. వాలంటీర్లకు హామీ ఇచ్చినట్లుగా ఎన్నికల్లో పెంచిన వేతనాలను తొలి క్యాబినెట్ సమావేశంలో చర్చించినట్లు పవన్ కళ్యాణ్ ప్రకటించారు. పవన్ కళ్యాణ్, కేవలం రాజకీయ ప్రస్థానమే కాకుండా, వాలంటీర్లకు సంబంధించిన పలు అంశాలను వివరిస్తూ, గత ప్రభుత్వం చేసిన తప్పులను వివరణగా తెలియజేశారు. ప్రధానంగా, గత వైసీపీ ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి జీవోలు ఇచ్చే అవకాశం లేకుండా, కేవలం గౌరవ వేతనాలతో వాలంటీర్లను నియమించిందని పేర్కొన్నారు. వారి ఉద్యోగం పై తప్పుడు అవగాహన కలిగి, వారు ఆర్థికంగా అందుకునే జీతాలను ఎక్కడ నుంచి పొందుతున్నారో సరైన నివేదికలు లేకుండా కార్యకలాపాలు సాగించారని పవన్ పేర్కొన్నారు.

వాలంటీర్ల ఉద్యోగాలపై తప్పులు

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చేసే పద్ధతిలో, గత వైసీపీ ప్రభుత్వంపై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. వాలంటీర్ ఉద్యోగాల పేరిట యువతను మోసం చేశారని, వారికి ఇచ్చిన జీతాలు పూర్తిగా అసంగతంగా ఉంటాయని ఆరోపించారు. గౌరవ వేతనాలు అనుకుంటే, అధికారికంగా ఎలాంటి ఉత్తర్వులు లేకుండా వాలంటీర్లను నియమించటం ఎంత వరకు సరైన చర్య అన్నదానిపై ఆయన అంగీకరించారు. వాలంటీర్ అనే పదం స్వచ్ఛంద సేవలకు సంబంధించినది, కానీ వైసీపీ ప్రభుత్వం దానిని పొరబాటుగా ప్రభుత్వ ఉద్యోగంగా ప్రజలకు చూపించినారని పవన్ అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఆయన మాట్లాడుతూ, మునుపటి ప్రభుత్వం చేసిన అక్రమాలతో ప్రజల పట్ల జరిగిన మోసాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్లను, వారి సేవలను అధికారం కోసం ఉపయోగించడం, గౌరవ వేతనాల పేరుతో అనధికారిక చెల్లింపులు చేయడం మరియు వీరిని తప్పుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించటం అత్యంత తప్పు అని పవన్ కళ్యాణ్ అభిప్రాయపడుతున్నాయి. కనీసం వారికి ఎక్కడ నుంచి జీతాలు ఇచ్చారో కూడా ఆర్థిక శాఖ వద్ద నివేదిక లేదు. యువతను పూర్తిగా వంచించి వైసీపీ పబ్బం గడుపుకొందన్నారు. ఆయన ఈ అంశం పై చెబుతూ, ప్రభుత్వ ఉద్యోగాలకు వాలంటీర్లను ఎంపిక చేయడం వల్ల వారు ఎక్కడా జీవవ్యతిరేకంగా ఉన్నారని ఎవరూ గుర్తించలేదు.

విద్యార్థుల, యువతకు గౌరవ వేతనాల హామీ

పవన్ కళ్యాణ్, తాను వాలంటీర్లను ఆదుకునే విషయంలో సరైన దారి వెతుకుతానని హామీ ఇచ్చారు. ఇది వాస్తవానికి, ఏపీ రాజకీయాల్లో నిజమైన మార్పు తీసుకురావాలని సంకల్పంగా ఉన్న పవన్ కళ్యాణ్, జనానికి సంక్షేమం తీసుకురావాలని కసితో ఉన్నారు. ఇప్పటికీ, వారిని మోసం చేసే పద్దతులు జరుగుతున్నాయి. గత ప్రభుత్వంవల్లనే వాలంటీర్లకు ఎలాంటి స్థిరమైన ఉద్యోగ అవకాశాలు, మరియు పెంచిన జీతాలు సరైన చెల్లింపులతో ఇచ్చే విషయాలు పూర్తిగా తొలగిపోయాయి. ఇక, యువతకు మరోసారి మోసం జరగకుండా, తాము ఏం చేయాలో నిర్ణయించుకుంటారు. అని పవన్ అన్నారు.

# ఆ టీచర్లకు న్యాయం చేయండి.. రాష్ట్రపతి జోక్యం కోరుతూ రాహుల్ లేఖ





న్యూఢిల్లీ, అమృత్ తెలంగాణ: పశ్చిమబెంగాల్‌లో 2016లో నిర్వహించిన టీచర్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియను రద్దు చేస్తూ కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈనెల 3న సుప్రీంకోర్టు సమర్థించడంతో 25,000 మందికి పైగా టీచర్లు, సిబ్బంది ఉద్యోగాలు కోల్పోయారు. ఈ విషయంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జోక్యం చేసుకోవాలని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. ఈ మేరకు రాష్ట్రపతికి ఆయన లేఖ రాశారు. సక్రమమైన రీతిలో ఎంపికైన టీచర్లను విధుల్లో కొనసాగేలా చూడాలని, వారికి న్యాయం చేయాలని రాష్ట్రపతిని కోరారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ రద్దు చేయడంతో వేలాది మంది అర్హులైన టీచర్లు ఉపాధి కోల్పోయినట్టు శిక్షక్ శిక్షకా అధికార్ మంచ్ ప్రతినిధులు తన దృష్టికి తెచ్చారని, రాష్ట్రపతి జోక్యం కోరుతూ లేఖ రాయాల్సిందిగా తనకు విజ్ఞప్తి చేశారని రాహుల్ ఆ లేఖలో పేర్కొన్నారు. మంచ్ ప్రతినిధుల విజ్ఞాపన పత్రం ప్రతిని కూడా రాహుల్ రాష్ట్రపతికి రాసిన లేఖకు జత చేశారు. టీచర్ల నియామక ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని గుర్తిస్తూ నియామక ప్రక్రియ చెల్లదని కోల్‌కతా హైకోర్టు తీర్పునిచ్చింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు ఏప్రిల్ 3న సమర్థించింది. దీంతో టీచర్లు, సిబ్బంది ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తోంది. వారి ఆశలన్నీ అడియాశలయ్యే దశలో ఉన్నారు" అని రాహుల్ పేర్కొన్నారు. కొందరు అభ్యర్థులు సహజ ప్రక్రియలో ఎంపికయ్యారని, మరి కొందరు అనుచిత మార్గాల ద్వారా ఎంపికయ్యారని రెండు తీర్పుల్లోనూ (హైకోర్టు, సుప్రీంకోర్టు) ఉందని, అయితే రిక్రూట్‌మెంట్ ప్రక్రియతో కళంకితులతో పాటు, నిష్కళంకితులు కూడా ఉద్యోగాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. రిక్రూట్‌మెంట్‌లో ఎలాంటి అవకతవకలు జరిగినా ఖండించాల్సిందేనని, ఇందుకు పాల్పడిన వారికి శిక్షించాలని, అయితే సక్రమ రీతిలో ఎన్నికైన టీచర్లను సైతం కళంకిత టీచర్లతో సమానంగా శిక్షించడం తీవ్ర అన్యాయం చేయడం అవుతుందని రాహుల్ ఆ లేఖలో రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు.

కళంకిత టీచర్లు సైతం సుమారు పదేళ్లుగా సేవలందిస్తున్నారని రాహుల్ గుర్తు చేశారు. టీచర్లందిరినీ ఉద్యోగాల నుంచి తొలగించడం వల్ల లక్షలాది మంది పాఠశాలల్లో విద్యార్థులకు చదువు చెప్పే వాళ్లు లేకుండా పోతారని, పిల్లల భవిష్యత్తుపై ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు ఇది శరాఘాతం అవుతుందని తెలిపారు. "మేడమ్... మీరు గతంలో టీచర్‌గా కూడా పనిచేశారు. టీచర్లు, వారి కుటుంబాలు, విద్యార్థుల కష్టాలు మీకు తెలియనివి కావు. వారి అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని టీచర్ల రిక్రూట్‌మెంట్‌లో సరైన రీతిలో ఎంపికైన వారిని విధుల్లో కొనసాగించేలా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలని మిమ్మల్ని కోరుతున్నాను" అని రాష్ట్రపతికి రాసిన లేఖలో రాహుల్ పేర్కొన్నారు.

# డెహ్రాడూన్ లో రెండో రోజు చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



టంగుటూరు (ప్రకాశం) :అమృత్ తెలంగాణ: డెహ్రాడూన్ లో రెండో రోజు చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంగళవారం పాల్గొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న పి - 4 పై మంత్రి డోలా ప్రజెంటేషన్ ఇచ్చారు. పి - 4 ప్రజెంటేషన్ ని ఆసక్తిగా ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ. సిఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చామన్నారు. జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు పింఛన్ అందిస్తున్నామన్నారు. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇళ్ల నిర్మాణం కోసం పేదలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వాటికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సిలకు రూ. 50 వేలు ఏపీ ప్రభుత్వం ఇస్తోందన్నారు. వృద్దులకు, ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నామన్నారు. రూ.143 కోట్లతో సంక్షేమ హాస్టల్లో మరమ్మతులు చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యామిత్ర కిట్ల స్టాక్ పాయింట్ తనిఖీ

మార్కాపురం అమృత్ తెలంగాణ:స్థానిక జడ్పి బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యామిత్ర కిట్ల స్టాక్ పాయింట్‌ను ఆ శాఖ రాష్ట్ర పరిశీలకులు, సమగ్ర శిక్ష సిఎంఒ పుల్లట సురేష్‌కుమార్ సోమవారం అకస్మిక తనిఖీ చేపట్టారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యార్థి మిత్ర ద్వారా 2025-26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యామిత్ర కిట్ల అందజేయనున్నారు. ఈ తనిఖీలో ఎంఇఓ-2, విద్యామిత్ర మండల స్టాక్ ఇన్‌చార్జి కె.శర్వాని కూడా ఉన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందించే సర్వేపల్లి రాధాకష్ణ విద్యార్థి మిత్ర కిట్లను భద్రపరిచేందుకు మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని ఆరు గదులను ఏర్పాటు చేశారు. స్టాక్ పాయింట్లలో భద్రతా, ఇతర విషయాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు అందజేయనున్నారు. స్టాక్ పాయింట్‌లో విద్యార్థులకు పంపిణీ చేయనున్న పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, బూట్లు, బ్యాగ్‌లు తదితరాలు అందుబాటులో ఉంచనున్నారు. స్టాక్ పాయింట్‌పై పరిశీలకులు సురేష్‌కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. స్టాక్ పాయింట్‌లో సిసి కెమెరాలు అమర్చడంతో భద్రతకు ఢోకా లేదన్నారు. తనిఖీ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, సిఆర్‌పి సతీష్, ఉపాధ్యాయులు ఒద్దుల వీరారెడ్డి, జివిల్ రమేష్‌బాబు, నరసింహ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆ హీరో అంటే అమ్మడికి అంత క్రష్.. ఓపెన్ గా చెప్పేసింది



ఒకే ఒక్క పాట.. అందులోని ఒకే ఒక్క ఎక్స్ ప్రెషన్ తో ఇంటర్నెట్ ను షేక్ చేయటమే కాదు.. అశేష భారతానికి సుపరిచితం కావటమే కాదు.. దాదాపు ప్రతిఒక్క వాట్సాప్ గ్రూపుల్లో షేర్ అయిన సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. గతంలో మీ అభిమాన నటుడు ఎవరు? అన్న ప్రశ్నను వేస్తే.. సమాధానం చెప్పేందుకు చాలా ఇబ్బంది పడేవారు. ఆచితూచి అన్నట్లు సమాధానం చెప్పేవారు. ఇప్పుడు సీన్ మారింది. మీకు ఇష్టమైన హీరో ఎవరంటే.. తడుముకోకుండా సమాధానం చెప్పేయటమే కాదు.. కొందరు హీరోయిన్లు అయితే ఏకంగా తాము ఇష్టపడే హీరోల పేరు.. క్రష్ ఉన్న హీరో పేరును కూడా చెప్పేస్తున్నారు. తాజాగా అలాంటి పనే చేశారు సంచలన హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒరు ఆధార్ లవ్ అనే మూవీతో పాపులర్ అయిన ఆమె.. మలయాళం.. తెలుగుతో పాటు హిందీ మూవీలు కూడా చేశారు. తాజాగా ఆమె చూపు కోలీవుడ్ మీదకు మళ్లినట్లుగా చెబుతున్నారు. ఇటీవల కాలంలో హీరో ధనుష్ కు సంబంధించిన విషయాల్ని తన ఇన్ స్టా లో షేర్ చేస్తూ.. అందరి అటెన్షన్ ను డ్రా చేస్తోంది. తాజాగా ఒక విలేకరి అడిని ప్రశ్నకు ఆమె సమాధానం ఇవ్వటమే కాదు.. తన ఇన్ స్టాలో ధనుష్ కు సంబంధించిన పోస్టులు ఎందుకు పెడుతున్న విషయానికి జస్టిఫికేషన్ ఇచ్చేలా బదులు ఇవ్వటం గమనార్హం.

# ఆ భయంతోనే ఇంట్లో వెంటనే చెప్పలేదు



టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది టాలీవుడ్ ఇండస్ట్రీలో హీరోయిన్ల కొరత చాలా ఎక్కువగా ఉంది. అందులోనూ తెలుగమ్మాయిల కొరత అయితే ఇంకా ఎక్కువగా ఉంది.కెరీర్ ఆరంభంలో షార్ట్ ఫిల్మ్ లో నటించిన ప్రియాంక జవాల్కర్ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి వచ్చి మెల్లిగా హీరోయిన్ గా మారింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీ వాలా సినిమాతో ప్రియాంక హీరోయిన్ గా మారిన విషయం తెలిసిందే.ఆ తర్వాత కిరణ్ అబ్బవరంహీరోగా వచ్చిన కల్యాణ మండపంతో మరో హిట్ ను అందుకున్న ప్రియాంక రీసెంట్ గానే మ్యాడ్ స్క్వేర్ సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ అయినందుకు తన ఆనందాన్ని షేర్ చేసుకుంటూ మీడియాతో మాట్లాడిన ప్రియాంక తను చేసిన మొదటి సినిమా గురించి పలు ఇంట్రెస్టింగ్ విషయాలను వెల్లడించింది. చదువు అయిపోయిన తర్వాత నుంచే ప్రియాంక షార్ట్ ఫిల్మ్ చేస్తూ ఏదైనా సినిమా ఛాన్స్ వస్తుందేమోనని ట్రై చేస్తూనే ఉంది. ఇంట్లో వాళ్లకు ఆ విషయం తెలిసి కూడా తనకు నచ్చింది చేసుకుంటుందిలే అని ఏమనకుండా వదిలేశారు.

# బాప్ రే.. బీచ్ ని మరిగించిన నోరా వైరస్



డ్యాన్సింగ్ క్వీన్ నోరా ఫతేహి గురించి పరిచయం అవసరం లేదు. సోషల్ మీడియాలో ఇతర నాయికలతో పోలిస్తే చాలా స్పీడ్ గా ఉంటుంది. తరచుగా తన అందమైన ఫోటోలు వీడియోలతో నెటిజనులకు కావాల్సిన ట్రీటిస్తూనే ఉంది. ఇటీవల నోరా తన ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో తన డ్యాన్స్ వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో నోరా ఒక బీచ్ లో తన గై గ్యాంగ్ తో కలిసి హీటెక్కించే బీట్ కి డ్యాన్స్ చేస్తూ కనిపించింది. మనోహరి ఎప్పటిలాగే అందంగా కనిపించింది. నోరా ఫతేహి చిస్ బ్రౌన్ లేటెస్ట్ సాంగ్ 'కాల్ మి ఎవ్రీ డే ఇన్ మారిషస్..' కి డ్యాన్స్ చేస్తున్న వీడియోను పోస్ట్ చేసింది. ఆమె స్నేహితులు రజిత్ దేవ్ - మేకప్ ఆర్టిస్ట్ మార్స్ పెడ్రోజో కూడా చేరారు. నోరా బీచ్ లోని ట్రాక్ కోసం తన సాధారణ శైలిలో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఆకట్టుకునే ఈ డ్యాన్స్ వీడియోకి 'వైబింగ్ ప్రతిరోజూ కాల్ చేయండి'అని క్యాప్షన్ ని ఇచ్చింది.. వీడియోలో నోరా పింక్ బీచ్ బ్రా- డెనిమ్ మినీ షార్ట్లను ధరించి కనిపించింది. తన పోస్ట్ ను సోషల్ మీడియాలో షేర్ చేయగానే చాలా మంది గుండె -ఫైర్ ఎమోజీలను షేర్ చేసారు. అందాల నోరా డ్యాన్స్ స్కిల్స్ గురించి పరిచయం అవసరం లేదు. ఆమె ఎక్కడైనా డ్రమ్స్ రోల్ విన్నా.. పాప్ బీట్ విన్నా వెంటనే నాగిని నృత్యంతో వెస్ట్రన్ స్టైల్ డ్యాన్స్ లతో కట్టి పడేస్తుంది. బీచ్ లో నోరా ఫతేహి డ్యాన్సులకు వీక్షకులు కూడా జాయినయ్యేంత స్ఫూర్తిని నింపిందని చెప్పాలి. ఇంతకీ ఇది ఏ బీచ్ అంటే? థాయ్లాండ్ లోని ఉష్ణమండల బీచ్ ఇది నోరా ఎల్లపుడూ బీచ్ గాలిలో డ్యాన్స్ చేయడాన్ని చాలా సీరియస్గా తీసుకుంటుందని మనకు తెలుసు. గత సంవత్సరం నోరా ఫతేహి 'వన్ డ్యాన్స్' ఛాలెంజ్ని స్వీకరించినప్పుడు ఇంటర్నెట్ లో యువతరం తమవైన డ్యాన్స్ కదలికలతో విపరీతంగా స్పందించారు. కానీ ఇప్పుడు అందరూ పింక్ బ్యాండో బికినీ- షార్ట్ లలో నోరాతో పోటీపడాలనుకోవడం ఖాయం. డెనిమ్ షార్ట్- పింక్ బ్యాండ్యూ బికినీ సెట్ లో నోరా చాలా స్పెషల్ గా ఉందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బ్యూటీ ప్రస్తుతం డ్యాన్స్ రియాలిటీ షోల జడ్జిగా .. ఐటమ్ భామగా భారీగానే ఆర్జిస్తోంది. విదేశీ ఈవెంట్లు... ఫ్యాషన్ ఈవెంట్లు ...ఇతర ప్రకటనల ద్వారాను ఆదాయాన్ని గణనీయంగా పెంచుకుంది.




# ఓపెన్ బాత్ రూంలోని బాత్ టబ్ లో ముద్దుగుమ్మ అందాల విన్యాసాలు



విశ్వక్సేన్ హీరోగా నటించిన అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో హీరోయిన్ గా నటించిన రుక్సార్ ధిల్లాన్ మంచి గుర్తింపును దక్కించుకున్న విషయం తెలిసిందే. ఈ అమ్మడు మొదటి సినిమాతోనే నటిగా పాపులారిటీని సొంతం చేసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఆఫర్స్ దక్కించుకోలేక పోతుంది. దాంతో సోషల్ మీడియాలో సాధ్యమైనంత వరకు ఎక్కువ శాతం మంది దృష్టిని ఆకర్షించాలి అనుకుందో ఏమో కానీ ఇలా అందాల ఆరబోతకు సిద్ధమయింది. గత కొన్నాళ్లుగా ఈ అమ్మడు ఇంస్టాగ్రామ్ లో రెగ్యులర్ గా ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ ని ఇస్తుంది. తాజాగా ఓపెన్ బాత్రూంలో బాత్ టబ్ లో పడుకొని బికినీతో ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. బాత్ టబ్ లో ఉండి ఫోటోలకు ఫోజు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com